www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | మంగళవారం 15, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 272 | పేజీలు: 08 | వెల: 5/

## బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తిడి తెండి

**బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్**




హైదరాబాద్,జులై14(వార్త వేదిక సూర్య):
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర భాజపా నేతలపై ఉందన్నారు. రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం లేదా అఖిలపక్షం దిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాలో ఉన్న బీసీ నేతలు వాళ్ల అధిష్ఠానంపై ఒత్తిడి పెంచాలి. బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. రిజర్వేషన్లపై భాజపా నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారు. తెలంగాణలో కులగణన చూసిన తర్వాతే కేంద్రం కళ్లు తెరిచింది. రాష్ట్ర ఒత్తిడితోనే కేంద్రం జనగణనతో పాటు కులగణనను ప్రకటించిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరంగా మారింది

- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
- కొత్తగా 3.58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
- బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్




నల్గొండ,జులై14 (వార్త వేదిక సూర్య):
బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్

మిగతా 2లో..

## వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు

- ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
- పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి



ఖమ్మం,జులై14(వార్త వేదిక సూర్య):
కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి

మిగతా 2లో..




## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

- కొలీజియం సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు

న్యూఢిల్లీ,జులై14(వార్త వేదిక సూర్య):
తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు.

మిగతా 2లో..





## రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

- ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్

హైదరాబాద్,జులై14(వార్త వేదిక సూర్య):
రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని

మిగతా 2లో..



## జలవివాదంపై కేంద్రం చొరవ

- ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ భేటీ
- చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
- నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు


న్యూఢిల్లీ/అమరావతి,జులై14(వార్త వేదిక సూర్య):
ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి

మిగతా 2లో..

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

- కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

న్యూఢిల్లీ,జులై14(వార్త వేదిక సూర్య):
రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర




మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్

మిగతా 2లో..



## భా.జ.పా. అధికారంలోకి వస్తే స్వర్ణయుగం తీసుకువస్తాం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**

చౌటుప్పల్, జూలై 14 (వార్త వేదిక సూర్య):
భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు చందర్రావు అన్నారు సోమవారం ఆయన నల్గొండ జిల్లాకు పర్యటనకు వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్లో బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో స్వాగతం పలికారు అనంతరం బస్టాండ్ దగ్గర ఏర్పాటుచేసిన స్టేజి వద్ద చందర్రావుకు బిజెపి నాయకులు కార్యకర్తలు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన నేనున్నా అనే విధంగా హామీ ఇచ్చి... తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. కావున తదుపరి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేస్తుంది అని

మిగతా 2లో..

## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

- ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి
- మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం

హైదరాబాద్,జులై14(వార్త వేదిక సూర్య):
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి

మిగతా 2లో..





## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,జులై14(వార్త వేదిక సూర్య):
విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం

మిగతా 2లో..

## షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

- సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం
- అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం
- మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశంలో మంత్రి సీతక్క



హైదరాబాద్,జులై14(వార్త వేదిక సూర్య):
షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని అన్నారు.

మిగతా 2లో..

## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

(మొదటి పేజీ తరువాయి)

ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరపున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరపున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

# షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగు దల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకాహారం అందించడం లో లైన్ డిపార్ట్ మెంట్లుగా వ్యవహరిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సివిల్ స్లపైస్, విద్యా శాఖ, టీజీ ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ విలువైన అభిప్రాయలు తెలియ చేశారు. వారి అభిప్రాయలను, అనుభవాలను, ఆలోచనలను ఆసక్తిగా విన్న మంత్రి సీతక్క వారి సూచనలతో తెలంగాణ పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడీల్లో ఎన్నో పోషకాలున్న కోడిగుడ్డు సరఫరాను నిలపి వేయగా..తెలంగాణలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల సలహ మేరకు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న తెలంగాణలో పోషకార లోపంతో పిల్లలు భాదపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పోషకాహార లోపాన్ని అధిగమిం చేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహాయక బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. అంగన్వాడీలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచేలా సేవల నాణ్యత పెంచుతున్నామని చెప్పారు. అమ్మ ఒడి నుంచి చిన్నారులు అంగన్వాడి బడి లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. అంగన్వాడీల్లో ఆహారంతో పాటు అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్ కు తెలియ జెప్పాలని సూచించారు. ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాక్, జె ఎన్‌టీయూ వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహరం అందించేలా మొబైల్ అంగన్వాడీలు నిర్వహిస్తామన్నారు. వారానికి కనీసం రెండు సార్లు అయా ప్రాంతాల్లో పోషకాహారన్ని అందిస్తామని తెలిపారు. ఇక అంగన్వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తిని తెలిపిన నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన చిన్నారులే కీలకమన్నారు. అందుకే అంగన్వాడి కేంద్రాల సేవలపై పూర్తి దృష్టి సారించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. అంగన్వాడి సిబ్బంది స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తే ఫలితాలు మెరుగ్గా వస్తాయని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. మొదటి విడతలో 4,500 అంగన్వాడి కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వీటిలో పాలకూర, తోటకూర, మెంతికూర, టమాట, వంకాయ, బెండకాయ విత్తనాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో వీటిని పెంచి లబ్దిదారులకు వండి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్ వాడీ సేవల బలోపేతం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క తో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ. సృజన, తెలంగాణ ఫుడ్ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ డీ ఎస్ జగన్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గోన్నారు.

# కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా..

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది.

ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరంబనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. మంత్రులు లోకేశ్,నారాయణ, టీజీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె.కన్నబాబు, సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు.పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ,ఉద్యానవనాలు,ఓడరేవులు,మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

# కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరంగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు.

# వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టుబడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడు తుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియ జేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు.

2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టుకుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి పేర్కొన్నారు.

# తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

కొలిజియం చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటును అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

(మొదటి పేజీ తరువాయి)

రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా




తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటున్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటుంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.

# భా.జ.పా. అధికారంలోకి వస్తే స్వర్ణయుగం తీసుకువస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సివెల్ల మహేందర్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ దోనూరి వీరారెడ్డి పాశం భాస్కర్ దూడల భిక్షం గౌడ్ రమణ గోని శంకర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు శాగ చంద్రశేఖర్ రెడ్డి రామనగోని దీపిక ముత్యాల భూపాల్ రెడ్డి బత్తుల జంగయ్య గౌడ్ రీక్కల సుధాకర్ రెడ్డి దిండు భాస్కర్ కాయితీ రమేష్ మునగాల తిరుపతిరెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ పబ్బు వంశీ ఉబ్బు బిక్షపతి కాసుల వెంకటేశం కడవేరు పాండు కడారి ఐలయ్య సంస్థాన్ నాం యణపురం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్



మునుగోడు అధ్యక్షులు పెంబల్లా జానయ్య యాదవ్ గట్టుప్పల్ అధ్యక్షులు రావుల ఎల్లప్ప, యాస అశోక్ రెడ్డి బుడ్డ సురేష్ గోశిక నీరజ ఉష్కాగుల నాగరాజు, ఊడుగు విజయలక్ష్మి పర్నేగాయత్రి పోలోజు గాయత్రి, నూనె మాధవి రేవల్లి స్వప్న , బర్మ నాగమణి తోకల సాయి పబ్బతి శేఖర్ వంగాల రమాకాంత్ జి వేణు సీనియర్ నాయకులు మున్సిపల్ మరియు రూరల్ వివిధ పదాధికారులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్య్ర విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అసవరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్య్రం, భావ వ్యవక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**నల్లగొండ,జులై14(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇవాళ పండుగ రోజు అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత సర్కార్ దొడ్డు బియ్యం కూడా నాణ్యంగా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్. కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని చెప్పారు.






## పూజాసింగ్ ప్రతిభకు ఘనత

**ఆర్థిక సహాయం అందజేసిన వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 14(వార్త వేదిక సూర్య): పేద విద్యార్థులకు చదువులో అండగా నిలిచే లక్ష్యంతో ముందుకుసాగుతున్న వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు, మళ్లీ ఒక నిర్దేశిత ప్రయోజనంతో ముందుకు వచ్చింది. గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఈ ట్రస్టు, ఇప్పుడు పూజాసింగ్ అనే విద్యార్థినికి రెండోసారి మద్దతుగా నిలిచింది. పూజాసింగ్, పదవ తరగతిలో 470లో 439 మార్కులు సాధించి మెరిసింది. ఈమె పట్టుదల, అభిరుచి, చదువుపై ప్రేమ చూసి, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరానికి అవసరమైన ఫీజును గతంలో ట్రస్టు చెల్లించింది. ఈ ఏడాది కూడా ఆమె సుదీర్ఘంగా చదువు కొనసాగించేందుకు, రెండవ సంవత్సరానికి సంబంధించిన కళాశాల ఫీజును ట్రస్టు యాజమాన్యానికి చెల్లించినట్లు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు , కోశాధికారి దిలీప్ కక్కడ్ తెలిపారు. పూజాసింగ్ విజయం చూసి ట్రస్టు సభ్యులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె భవిష్యత్తులో ఇంకా మెరుగైన శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులును మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ డా. హేమ సామల

సికింద్రాబాద్, జూలై 14(వార్త వేదిక సూర్య): కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల సోమవారం సికింద్రాబాద్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా డివిజన్‌లోని పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు,రానున్న శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ బోనాలు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇక్కట్లు పడకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ షాపులలో తనిఖీ

**- వ్యవసాయ ఏవో నాగమ కృష్ణ**

పెద్ద శంకరంపేట,జూలై 14(వార్త వేదిక సూర్య): పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి ఏవో నాగమకృష్ణ విక్రమ్పేట్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు మన గ్రోమోర్ జగ దాంబ ఫర్టిలైజర్ షాపులలో డి ఏ పి కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను పరిశీలించారు నాగమ కృష్ణ మాట్లాడుతూ వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు మండల్‌లో 150 మెట్రిక్ టన్నులు యూరియా 20 మెట్రిక్ టన్నుల డిఎపి 148 మెట్రిక్ టన్నుల పొటాషియం అందుబాటులో ఉందన్నారు



## నూతన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జయంత్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ జూలై 14(వార్త వేదిక సూర్య): నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జయంత్ ను సోమవారం సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలవతో ఘనంగా సత్కరించి శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వనం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మరి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం మహంకాళి బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జూలై 14(వార్త వేదిక సూర్య): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో తుక్కుగుడా, మంఖాల్‌లో మహంకాళి, బోనాలు మరియు మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించిన మహంకాళి, బీరప్ప బోనాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే మాట్లాడుతూ మహంకాలమ్మ కృపా కటాక్షలతో సకాలంలో వర్షాలు కురిచి నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో పసిడి సిరులతో వర్ధిల్లాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాలో ఏరులై పారుతున్న మద్యం

**మత్తులో ఆగమవుతున్న కుటుంబాలు**

**బలైపోతున్న బడుగు, బలహీన వర్గాల జీవులు**

**చోద్యం చూస్తున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం**

**తమ కుటుంబాలను కాపాడుకోవడం కోసం పోరు బాట పట్టాలి**

**ప్రజలకు సీపీఎం పిలుపు**

చెన్నూర్, జూలై 14. (వార్త వేదిక సూర్య): మంచిర్యాల జిల్లాలో మంచి నీళ్లకు కరువున్నది కానీ మత్తుకు కరువు లేదన్నట్లుగా ఉంది. జిల్లాలో మద్యం, గుడుంబా, గంజాయి మత్తుకు వయస్సుతో సంబంధం లేకుండా బానిసలైపోయి ఆత్మహత్యలు, హత్యలకు, అనారోగ్యాలకు, ప్రమాదాలకు గురై అనేక మంది చనిపోవడం జరుగుతుంది. ఈ మత్తు తలకెక్కి రక్త సంబంధీకులే, తమ కుటుంబ సభ్యులను చంపుకోవడం జరుగుతుంది. ఈ మహ మ్మారి మత్తుతో ఒకే రోజే జిల్లాలో రెండు సంఘటనలు జరిగి ఇద్దరు చనిపోవడం జరిగింది. జిల్లా కేంద్రంలో 19 సం.రాల యువకుడు ఆత్మ హత్య చేసుకోవడం, కన్నెపల్లి మండలంలో మద్యం మత్తులో భార్యను కృరంగా నరికి చంపిన ఘటనలు చూస్తుంటే జిల్లాలో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉన్నదో అర్థం అవుతున్నది.




గతంలో నేన్నేల మండలంలో మద్యానికి బానిసైన తల్లి దండ్రులను త్రాగడం మనుకోవలని చెప్పినందుకు 21 సం. రాల కొడుకుపై కక్ష్య పెంచుకున్న తల్లిదండ్రులే తమ కొడుకును చంపుకోడం జరిగింది. కాసిపెట మండలం సోమగుడెం(కే) గ్రామంలో ఇద్దరు యువకులు చనిపోవడం జరిగింది. మద్యం, గుడుంబా, గంజాయికి బానిసలైన కుటుంబాల్లో మరియు పట్టణాలు, గ్రామాల్లో నిత్యం గొడవలు, కొట్లాటలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా బలయ్యేది యువతే, కానీ ప్రభుత్వంలో, జిల్లా అధికార యంత్రాంగంలో మాత్రం చలనం రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా అధికార యంత్రాంగమే జిల్లాలో మత్తు మహమ్మారిని పెంచి పోషిస్తున్నట్లుగా ఉన్నది. జిల్లాలో పట్టణాల నుంచి గ్రామ స్థాయి వరకు మధ్యం,గుడుంబా, గంజాయి విషం చిమ్ముతు అనేకమంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటు, కుటుంబాలు రోడ్డుపాలవుతున్న వాటిని అరికట్టే నాథుడే లేకుండా పోయారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రజలు ఎంత మత్తులో తుళ్లుతూ మునిగిపోతే అంత లాభమన్నట్లుగా చూస్తున్నారు. ప్రభుత్వాలు, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వీళ్ళందరి పుణ్యమంటు ప్రజలు బలైపోతున్నారు. తమ కుటుంబాలను కాపాడుకోవడం కోసం జిల్లా ఉద్యమ బాట పట్టాలని ప్రజలకు సీపీఎం పిలుపునిస్తున్నది, అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకె రవి సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి, గోమశా ప్రకాష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు దూర్కే మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయనగర్ పోచమ్మ దేవాలయానికి నూతన కమిటీ

**- శిరందాసు నరేందర్ అధ్యక్షుడిగా ఎంపిక**

**భక్తుల సంక్షేమం, దేవాలయ అభివృద్ధే మా ప్రథమ లక్ష్యం**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 14(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన మార్కండేయనగర్‌లో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయానికి నూతన కార్యవర్గ కమిటీని ఆదివారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి శిరందాసు నరేందర్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా శిరందాసు నరేందర్ మాట్లాడుతూ... భక్తుల సంక్షేమం, దేవాలయ అభివృద్ధే మా ప్రథమ లక్ష్యం. కాలనీ ప్రజలతో కలిసి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవడం మా ప్రణాళికలో భాగం అని వెల్లడించారు. ఆలయంలో శుభ్రత, విద్యుత్, నీటి



సరఫరా, శోచనాలయాల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. కమిటీలోని ఇతర పదవుల్లోకి కిందివారు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, గద్దె కృష్ణ, కోట జగదీష్, పగడి ముర్రి సూర్యనారాయణ, వీడెం రమేష్, పగిడిమర్రి వాసు, మునగపాటి విష్ణు, గద్దె యాదగిరి, వర్కల చందు, ఉపాధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్, యాదగిరి భాస్కర్, భూసం భానుచందర్, ప్రధాన కార్యదర్శి: కోట పవన్, సహాయ కార్యదర్శులు: ఉడుత సురేష్, గుత్తి మల్లేష్, కోశాధికారి కోట శ్యామ్, కార్యవర్గ సభ్యులు కైరం కొండ శంకర్, శిరందాసు ప్రభాకర్, అరుణ్ రెడ్డి, ఏర్వ మహేష్, ఆర్ నవీన్, బోనకుర్తి రాము, విజయ్ యాదవ్, శశిరాజ్, ముసం నరేష్, రాజు ఎన్నికైయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీకి భక్తులు, కాలనీ నివాసితులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఇదొక కొత్త దిశగా భావిస్తూ, సమగ్ర అభివృద్ధికి కమిటీ కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

తొర్రూర్, జూలై 14(వార్త వేదిక సూర్య): సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం.), అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏ ఐ యు కేఎస్) జాతీయ నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని చంద్రశేఖర్ అన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక తొర్రూరు మండల కేంద్రంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్ మాట్లాడుతూ

ఈ నెల 16 న ఇల్లందులో రాయల చంద్రశేఖర్, చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) గండి యాదన్నాల స్మారక స్థూపావిష్కరణ, ప్రదర్శన, వర్ధంతి సభ ను నిర్వహించడం జరుగుతుందన్నారు.



కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న కుటుంబం విప్లవ కమ్యూనిస్టు ఉద్యమ నేపథ్యంతో విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయాలకు ప్రభావితు డయ్యాడని, నగ్జల్బరీ, శ్రీకాకుళ పోరాటాల వెల్లువ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విప్లవోద్యమంలో పనిచేశాడని, ఇంటర్ చదువుతున్నప్పుడే పిడిఎస్‌యులో పని చేశాడని, కళాశాల విద్యార్థి సంఘం జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యాడని తెలిపారు. ఎమర్జెన్సీ విధించడంతో అజ్ఞాతంలోకి వెళ్ళి పశ్చిమ గోదావరి, అశ్వాపురం, మణుగూరు ప్రాంతంలో పనిచేశాడని,ఎమర్జెన్సీ తదనంతరం రైతు కూలీ సంఘం నాయకునిగా, పార్టీ లీగల్ నాయకునిగా పనిచేశారని, ఇల్లందు, వరంగల్ ప్రాంత ఉద్యమంలో ఎక్కువ కాలం ముఖ్య పాత్ర పోషించారని కొనియాడారు. సంయుక్త కిసాన్ మోర్చా ఏర్పాటు తర్వాత దేశవ్యాప్త ప్రచార ఉద్యమం లో పాల్గొన్నాడని, ఢిల్లీని చుట్టుముట్టిన రైతాంగ ఉద్యమంలో నెలల తరబడి పాల్గొని చురుకైన పాత్ర పోషించారనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నరేష్, మురళి, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే 303.62 కోట్ల రూపాయలు కంటోన్మెంట్ ప్రజలకే చెందాలి:ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, జూలై 14(వార్త వేదిక సూర్య): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యి నియోజకవర్గం లోని పలు సమస్యలపై చర్చించారు. ఈ నేపథ్యంలో పలు అంశాలను ఎమ్మెల్యే సీఈఓ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ప్రధానంగా మర్రి రాంరెడ్డి కాలనీలో వర్షాకాలం నేపథ్యంలో ఎగువ ప్రాంతం నుండి వచ్చే నీటితో ముంపునకు గురవుతున్న తరుణంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే 303.62 కోట్ల రూపాయలలో ఈ నాలా విస్తరణ పనులు చేర్చి ముంపు ప్రాంతాలకు



విముక్తి కలిగించాలని అన్నారు. దోబీ ఘాట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి కంటోన్మెంట్ నుండి ఇచ్చే లేఖను త్వరగా ఇవ్వాలని కోరారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి చేసే అభివృద్ధి పనుల విషయంలో కంటోన్మెంట్ బోర్డు ఎన్ఓసి విధానాన్ని సడలించాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో వెటర్నరీ హాస్పిటల్ లేనందున ఒక వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సీఈవో ను కోరారు.

# దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక నూతన కమిటీ ఎన్నిక

తొర్రూర్, జూలై 14(వార్త వేదిక సూర్య): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన దళిత జర్నలిస్టు ఐక్యవేదిక సమావేశానికి గౌరవ అధ్యక్షులు పస్తం సైదులు ఆధ్వర్యంలో 13 మందితో దళిత జర్నలిస్టుల నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అనంతరం గౌరవ అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని దళిత జర్నలిస్టుల సమస్యలపై అనునిత్యం పోరాడుతూ దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తూ, పరిష్కారం కానీ దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు పోరాటాలు నిర్వహించాలని రానున్న రోజుల్లో దళిత జర్నలిస్టులు లకు అక్రిడేషన్ కమిటీలో అక్రిడేషన్ మరియు డబల్ బెడ్రూంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు.

అనంతరం నూతన మండల కమిటీని ప్రకటించారు మండల



అధ్యక్షులుగా వేర్పుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా బందు మహేందర్, కోశాధికారిగా పస్తం సాంబలును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంద్ శ్రీధర్, వెల్తురు పూర్ణచందర్, జిలకర రాజు, పంతం సురేందర్, రాయిశెట్టి ఉపేందర్, రామ్మూర్తి , చెడిపోక పోల్ రాజు , మంగళపల్లి నాగరాజు , వేలుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- కప్పాటి పాండురంగా రెడ్డి**

మహేశ్వరం, జూలై 14(వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బాచుపల్లిలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణాని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటి సభ్యులుతో కలసి ముగ్గుపోయించి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ సొంతిల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కల.మరి పేదలకు సొంతిల్లు నిర్మించుకోవడం అనేది జీవితంలో



చాలా పెద్ద కల. పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు బాచుపల్లి గ్రామానికి ఇప్పటివరకూ 35 ఇళ్ళు మంజూరు అయ్యావని, మంజూరు అయిన వాటికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది అందులో 30 ఇండ్లు వరకు నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని అన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రాకమునుపు ఎన్నికల్లో ప్రతి పేదవాడికి రెండు పడకల గది నిర్మించి ఇస్తామని చెప్పి గత పది సంవత్సరాలలో మండలం ఏ ఒక్కరికి మచ్చుకకైనా కెసిఆర్ చెప్పినట్లుగా కాని ప్రభుత్వం ద్వారా రెండపడకల గది మంజూరు, చేయలేదు ఇవ్వలేదు అని అన్నారు.

కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది అని పాండురంగా రెడ్డి,అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేవులపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు యాలాల రాఘవేందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, సభ్యులు అనేగౌని నవీన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జంగిర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కటం దేవేందర్ గౌడ్, పగడాల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం,గ్రామ పెద్దలు సిరిగిరి కిరణ్ కుమార్ చారి, కుమారి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది,కప్పాటి పాండురంగా రెడ్డి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల సన్నాహక గర్జన విజయవంతం చేయాలి

**- మంద కృష్ణ మాదిగ**




**రామన్నపేట, జూలై 14(వార్త వేదిక సూర్య):** వీహెచ్పీఎస్ ఎంఆర్పీఎస్ ఆసరా పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా

జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగే పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో స్థానిక గెస్ట్ హౌస్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ,ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్పిఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నోముల చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మ్యాని ఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితం తువులు, వికలాంగులు,మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ

జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.

ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22 న జనగామ జిల్లాలో జరిగే జిల్లా సభ కు వృద్దులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నోముల క్రిష్ణ, ముత్యాల లింగయ్య, లక్ష్మయ్య ,కొండగడప నరేష్, నల్ల రమేష్, కుమార్, నల్ల సాయిలు, నల్ల యాదమ్మలు పాల్గొన్నారు.,

# రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

**రామన్నపేట, జూలై 14(వార్త వేదిక సూర్య):** రామన్నపేటలోని సుభాష్ సెంటర్లో సోమవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అఖిలపక్ష పార్టీల నాయకులు, యువజన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులతో కలిపి నియోజకవర్గ సాధన కోసం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా హాజరైన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2008లో డీలిమిటేషన్ ఉందని రామన్నపేట నియోజకవర్గం రద్దు చేయడం జరిగింది . అయితే పునర్విభజనలో భాగంగా పాత నియోజకవర్గం అయిన రామన్నపేట ను, మళ్లీ నియోజకవర్గంగా చేయడానికి అన్ని విధాల అవకాశాలు, ఆఫీసులు, కోర్టు లు, డిగ్రీ కాలేజ్ ఉన్నందున మనందరం ఐక్యమత్యంతో ఉండి మన నియోజకవర్గ ఆకాంక్ష అందరికీ ఉందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా కార్యక్రమాలు రూపొందించి మన నియోజకవర్గాన్ని సాధించుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కోరారు.

ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య వహించగా కరపత్రాలు విడుదల చేసిన వారిలో నాయకులు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ సార్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నల్ల నరేందర్ ,ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, బిజెపి మండల మాజీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య సిపిఐ జిల్లా నాయకులుఎర్ర రమేష్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్, వర్తక వ్యాపారుల సంఘం నాయకులు పోతరాజు శంకరయ్య, ఉద్యమ నాయకులు




రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, పిఆర్పిఎస్ మండల అధ్యక్షులు వర్కాల గోపాల్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, టిఆర్ఎస్వి నాయకులు జెట్టి శివప్రసాద్, వివిధ పార్టీల నాయకులు బత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, శ్రీ రామోజీ నరసింహ చారి, బందెల అశోక్,బాలగోని నరసింహ, కళ్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, రాపోలు రమేష్, అమరేందర్ రెడ్డి,ఆకటి శంకర్, ఎర్ర బిక్షపతి, చినపాక రమేష్, కూనూరు కృష్ణ, ఆవుల నరేందర్, వీరమల్ల సత్యనారాయణ, ఎస్ తిరుమలేశ్, బాసాని రాజు, మధు,ఉపేందర్, శివ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# రెండేళ్లలో కృష్ణా జలాలతో మునుగోడు సస్యశ్యామలం

**- డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 14(వార్త వేదిక సూర్య):** చర్లగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపురం, చౌటుప్పల, మండల ప్రాంతంలో రైతంగానికి సాగు నీళ్లు అందించేందుకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డీ గారు ఇంజనీర్ బృందం, శాఖలా అధికారులచే నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని రాచకొండ జల సాధన కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్ అన్నారు. శివన్న గూడెం నారాయణపురం, చౌటుప్పల,లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపురం మండలం వావిల్లపల్లి పరిధిలో ని గోసుగుండు అటవీ ప్రాంతంలో ఒకటిన్నర టీఎంసీ ల కేపాసిటీ సామర్థ్యం గల రిజర్వాయర్ ను నిర్మించి అక్కడి నుండి చౌటుప్పల్ మండల పరిధిలో ని దేవాలమ్మా నాగారం సమీపంలో 4 టీఎంసీ కాపాసిటి సామర్థ్యం గల మరో రిజర్వాయర్ ను నిర్మించి దాదాపు 65000 ఎకరాలకు పైగా సాగు నీళ్లు అందించవచ్చని, ఈ రిజర్వాయర్‌ల కింద ఉన్నా లింక్ చెరువులను నింపి వందల ఎకరాలలో భూగర్భ జలాలు అభిరిద్ధులోకి వస్తాయని అన్నారు. గత రెండు రోజుల క్రితం ఇంద్రాసేన రెడ్డి నేతృత్వంలో రిటైర్ ఇంజనీర్ల బృందం గోసుగుండు ప్రాంతం లో పర్యటించి 1200 కోట్ల రూపాయలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదక పంపడం జరిగిందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు కూడా శాఖ పరమైన అనుమతులు ఇవ్వడం జరిగిందంనారు ,కొద్దీ రోజులోనే DPR కోసం అధికారుల నుండి చర్లగూడెం రిజర్వాయకు కృష్ణా నీళ్లు మళ్లించడానికి 1800 కోట్ల రూపాయలతో %ఎశ్రీఖ% రాజన్న కృషితో ప్రభుత్వ పరంగా అనుమతులు వచ్చాయని, పనులు కూడా ముమ్మరంగా





బృందం సర్వే పనులు మొదలు పెట్టె అవకాశం ఉందన్నారు. వచ్చే 2 యేండ్ల కాలంలో ఈ ప్రాంతాల్లో బీడు భూములను సాగులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల రిజర్వాయర్ జరుగుతున్నాయని అన్నారు. మునుగోడు నియోజక ప్రాంతం కరువు సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిగారికి రైతుల పక్షాన ధన్యవాదములు తెలుపు తున్నామని అన్నారు.

# అంబుజా పరిశ్రమ ఏర్పాటు చేయాలని చూస్తే మరో పోరాటం తప్పదు

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**రామన్నపేట, జూలై 14(వార్త వేదిక సూర్య):** రామన్నపేటలో అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే మరో మహా పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. సోమవారం సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్తకంఠంగా వ్యతిరేకించినా పరిశ్రమ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించకుండా నిర్మాణం పేర్లు మార్చుకుంటూ మరో అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేస్తే ఒక్క ఇటుక కూడా పేర్చనివ్వమని అన్నారు. ప్రజారోగ్యం దెబ్బతింటుందని భావితరాల భవిష్యత్తు ఇబ్బందిగా మారుతుందని ప్రజలంతా ఆందోళన చేసి తిప్పి కొట్టిన అంబుజా సిమెంట్ పరిశ్రమ పెట్టాలని చూస్తే పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో తిరగబడతారని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అంబూజ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పమని బహిరంగంగా ప్రకటించేలా, కాలుష్య పరిశ్రమ నెల కోల్పకుండా చూసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఇతర రాజకీయ పక్షాలను,ప్రజలను కలుపుకొని సిపిఎం




పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు బహిరంగంగా చెప్పకుండా ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల నాయకులు గొరిగె సోములు,గాదె నరేందర్, నీల అయిలయ్య,నాగటి ఉపేందర్,పులి బిక్షం,తాళ్లపల్లి జితేందర్, గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్,గంగాదేవి అంజయ్య,కన్నెబోయిన యాదయ్య, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు,గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కోక బిక్షంకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య):** గత 5 సంవత్సరాల నుంచి సామాజిక సేవలు నిర్వహిస్తున్న మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పీ డాక్టర్ కోక బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం ఇటీవల పయనీర్, మనం ఫౌండేషన్ జాతీయ అవార్డులు ,




ప్రశంస పత్రాలు పొందిన సందర్భంగా సోమవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం.ఈ.ఓ, ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. సామాజిక సేవలు నిరంతరం నిర్వహిస్తున్న కోక బిక్షం ను అభినందించారు. బిక్షం ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సూచించినట్లు బిక్షం విలేకరులతో తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు, తొర్ర ఉప్పలయ్య, మేకల శశికుమార్ మొల్కల వెంక టేశ్వర్లు, మర్రి జయశ్రీ, రాంప్రసాద్, వెంకటాచారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# మృతురాలి కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేత..

**మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన లోతుకుంట ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లమ్మ కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ పంపించిన 50 కేజీల బియ్యాన్ని పనకబండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు, మాజీ సర్పంచ్ సూదగాని పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ముక్కముల సోమేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తిని శేఖర్, బత్తిని గోపాల్, లోతుకుంట దేగయ, వల్లందాస్ నవీన్, వడ్డేపల్లి యాదగిరి, లోతుకుంట యాదగిరి, వడ్డేపల్లి పరశురాములు, నవీన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మెన్

**మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ జన్మదినం సందర్భంగా సామేల్ స్వగ్రామమైన అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో సోమవారం నాడు ఎమ్మెల్యేకు మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు



డైరెక్టర్ మహ్మద్ సమీర్ , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ్మ లు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేసిన సంజీవరెడ్డి

**మోటకొండూరు, జూలై 14(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని మాటూర్ గ్రామనికి చెందిన మంతపూరి ఉప్పలయ్య మరియు జంపాల భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి ఇరువురు కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూ.,ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ





నాయకులు వై యస్ ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో తన వెంట మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆనంతుల లక్ష్మారెడ్డి , ఉప అధ్యక్షుడు మాటూరి రాజు మాజీ సర్పంచ్ జెన్నె సిద్ధులు ,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బంద్రు సిద్ధులు,బైరపక ఉపలయ్య, బైరపాక పరుశురాములు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎరుకాల గణేష్ ,మంతపురి నరేందర్, ఎరుకల విగ్నేష్ బైరపాక సతీష్ సందేపల్లి శ్రీకాంత్ సందేపల్లి శ్రీనాద్ మంతపురి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 14/07/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 24,47,474/-**

**శ్రీ స్వామి వారికి 1750 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 87,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 67,400/- |
| కైంకర్యములు | - | 3101/- |
| సుప్రభాతం | - | 3900/- |
| బ్రేక్ దర్శనం | - | 66,000/- |
| వ్రతాలు | - | 20,800/- |
| వాహన పూజలు | - | 7,200/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 12,650/- |
| పాతగుట్ట | - | 9,570/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,85,000/- |
| యాదఋషి నిలయం | - | 43,434/- |
| సువర్ణ పుష్పార్చన | - | 39,780/- |
| శివాలయం | - | 7,600/- |
| శాశ్వత పూజలు | - | 10,000/- |
| పుష్కరణి | - | 250/- |
| ప్రసాదవిక్రయం | - | 4,31,070/- |
| లాకర్స్ | - | 260/- |
| అన్నదానం | - | 5,235/- |
| ప్రసాద వితరణ | - | 5000/- |
| లీజస్ | - | 13,00,000/- |
| ఇతరములు | - | 38,724/- |








## సూర్యాపేటలో జరిగే భాజపా విస్తృత సమావేశానికి హాజరైన మోత్కూరు బాజపా నాయకులు

మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య): రానున్న స్థానికల ఎన్నికల దృష్ట్యా గెలుపే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం నాడు భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశానికి మోత్కూరు పట్టణానికి చెందిన భాజపా నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చాడ మంజుల, జినుకల దశరథ, ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, మరాటి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు టంగుటూరి వెంకటేశ్వర్లు, అన్నెపు సత్యనారాయణ, పురుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సభకు రాకుంటే పెన్షన్, రేషన్ లబ్ధిదారులకు బెదిరింపులా..?



మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య): సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ సభ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్యోగం చేసి నిర్వహించిన సభగా నిలిచిందని మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బి.ఆర్. ఎస్.జిల్లా నాయకులు కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. సభను విజయవంతం చేయాలని ఉద్దేశంతో అధికార యంత్రాంగాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకోవటం తో పాటు సభకు రాకుంటే రేషన్ కార్డులు పెన్షన్ కట్ అవుతుందని బెదిరింపులు చేయడం సరైన నిర్ణయం కాదని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### నిరుపేదలకు అండగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి

ఆత్మకూరు(ఎం),జూలై 14 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన భూషి మల్లయ్య ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన



వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో లింగరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థి విభాగం నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం కానుకగా పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య): తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ జన్మదినం సందర్భంగా సోమవారం నాడు స్థానిక శ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామి ఆసుపత్రి వద్ద మోత్కూరు మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత, లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సుమారు 40 మంది నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేల్ నిండు నూరేళ్లుగా కలకాలం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలినేని, స్వామి రాయుడు, దశరథ పాల్గొన్నారు.

## కవితను ఎమ్మెల్సీగా అనర్హురాలిగా ప్రకటించాలి

### బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య



మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య): తెలంగాణ జాగృతి సంస్థ పేరుతో బీసీ జపం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత బీసీ ఎమ్మెల్సీ,, బహుజనుల కోసం నిరంతరం కృషి చేస్తున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై హత్యాయత్నం తమ సంస్థ నాయకులతో చేయించిన ఎమ్మెల్సీ కవితను శాసన మండలి సభ్యత్వం రద్దు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో తన తండ్రి కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో బీసీల గురించి ఏనాడు ఆలోచించని కవిత నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ దొంగ రాజకీయాలు చేస్తూ... బీసీల కోసం ఉద్యమాలు చేస్తున్నా మల్లన్న పై తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్నకు ఏలాంటి హానికరం జరిగిన కవితనే పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి. తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ నేతన్న భరోసా పథకాలపై నిబంధనలు సవరించాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి

మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య): చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా పథకాలలో నిబంధనలు సవరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా అధనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు లు మాట్లాడుతూ చేనేత సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చేనేత పథకాలు కఠిన నిబంధనల కారణంగా పేద చేనేత కార్మికులకు అందడం లేదని, చేనేత రుణమాఫీ పై, బ్యాంకు డాక్యుమెంట్ ఉంటేనే రుణమాఫీ వర్తిస్తుందనే నిబంధనతో, బ్యాంక్ అధికారులు డాక్యుమెంట్లు భద్రపర్చక పోవడం వారి నిర్లక్ష్యం వల్ల డాక్యుమెంట్లు దొరుకక పోవడం కారణంగా చాల మంది నిరుపేద కార్మికులు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నేతన్న భరోసా ప్రభుత్వం ప్రకటించినప్పటికి నేత కార్మికుడు సంవత్సరానికి పది వార్పులు నేస్తేనే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధన సరికాదని నూలు రంగులు ముడి సరుకుల ధరలు పెరిగి, నేసిన వస్త్రాలు అమ్మకాలు లేక మగ్గాలు నడవని పరిస్థితి ఉందని ఈ పరిస్థితిలో పది వార్పులు నేసిన వారికే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధనతో చాల మంది నిరుపేద కార్మికులకు అందకుండా పోయే అవకాశం ఉందన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి నిబంధనలు సరిచేసి జియోట్యాగ్ కలిగి మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఈ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ్మ, చేనేత కార్మిక సంఘం నాయకులు చింతకింది సోమరాజు, తుమ్మ శ్రీను, ముషం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డు అందుకున్న తొంట కీర్తన

మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నాడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామానికి చెందిన తొంట కీర్తన , నరేష్ దంపతులకు నూతన రేషన్ కార్డు మంజూరు కావడంతో పాటు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కీర్తన అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డు అందుకున్న దంపతులు కీర్తన, నరేష్ లు విలేకరులతో మాట్లాడుతూ సుమారు నాలుగేళ్ల కిందట తమ వివాహమైందని నాటినుండి నేటి వరకు రేషన్ కార్డు కోసం అనేకసార్లు ప్రయత్నించిన రాలేదని, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్నానని...ఈ క్రమంలో తనకు నూతన రేషన్ కార్డు మంజూరు కావడంతో పాటు ఈ కార్డును ముఖ్యమంత్రి చేతుల మీద అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ




నాలుగేళ్ల క్రమంలో తమకు . కుమార్తె లిహారా జన్మించిందని , ముగ్గురు పేర్లతో రేషన్ కార్డు మంజూరు అయ్యిందని,ఈ ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కీర్తన నరేష్ తెలిపారు. నూతన రేషన్ కార్డు మంజూరు కావడానికి కృషి చేసిన




డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డికి కీర్తన,నరేష్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## గత ప్రభుత్వంలో మధ్యలో వదిలేసిన మన ఊరు-మనబడి పనులను,

# డైనింగ్ హాల్‌ను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలి

### పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి నిధులు మంజూరు చేయాలి

### మోటకొండూరు మండల వ్యాప్తంగా విద్యార్థుల సమయనగుళంగా బస్సులు నడపాలి

### వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

మోటకొండూరు,జూలై 14(వార్త వేదిక సూర్య): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలోని ఉన్నత



పాఠశాలలో సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మధ్యలో



వదిలేసిన మన ఊరు మన బడి పథకంలోని డైనింగ్ హాల్ పనులకి నిధులు మంజూరు చేసి పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు గత ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా మన ఊరు మనబడి పేరుతో అన్ని పాఠశాలల అభివృద్ధి చేస్తామని శంకుస్థాపనలు చేసి మధ్యలో వదిలేసిన పరిస్థితి ఉంది అన్నారు కాంట్రాక్టర్లుకు గైబు చేసి బిల్లులు వస్తాయన్న ఉద్దేశంతో బిల్డింగు నిర్మాణం పనులు ప్రారంభం చేసి మధ్యలో అసంపూర్తిగా వదిలేసిన పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిందన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పాఠశాలల్లో మన ఊరి మనబడి పేరుతో అన్న పాఠశాలను పట్టించుకోకపోవడం తో కాంట్రాక్టర్లు సగం వరకు నిర్మాణం చేసిన బిల్డింగులకు నిధులు రాక మధ్యలో అసంపూర్తిగా వదిలేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని ఈ ఇన్కంప్లీట్ భవనాలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల విద్యార్థుల సమయానుకూలంగా బస్సు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అన్ని గ్రామాలకు మూటకొండర్ మండల కేంద్రానికి ఉన్నత పాఠశాలలో చదువుకోవడానికి రావడానికి సమయానికి బస్సులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ప్రభుత్వం వెంటనే సమయాన గుణంగా బస్సులు నడపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చింటూ వేముల శివమణి తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణి

మోత్కూరు, జూలై 14(వార్త వేదిక సూర్య): బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి తుంగతుర్తి అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే. మందుల సామేల్ జన్మదినం సందర్భంగా సోమవారం నాడు మోత్కూరు లో స్థానిక గాంధీనగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో జన్మదినం యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వ హించారు. అదే విధంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు . నోట్ బుక్స్.,పెన్నులు పంపిణి చేసి బర్త్ డే కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్, ఎస్సి సెల్ జిల్లా.కన్వీనర్. కూరెళ్ల శ్రీరాములు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. పల్లె బిక్షం. గాంధీ నగర్. 12.వ. వార్డు అధ్యక్షులు. మెంట నర్సింహ్మ, . సీనియర్ నాయకులు. కూరెళ్ల. రాములు. మెంట యాదగిరి. కూరెళ్ల పక్కీర్. కూరెళ్ల. రోషయ్య. కూరెళ్ల యాదగిరి. మరియు. ఎస్.ఎం.సి.. అధ్యక్షురాలు. మంగమ్మ. ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రమీల. తదితరులు పాల్గోన్నారు.

## చిలివేరు సైదులు ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్షలు

సంస్థాన్ నారాయణపురం, జూలై 14(వార్త వేదిక సూర్య): మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ మరియు హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి ఆసుపత్రి చౌటుప్పల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించడం జరిగినది ముఖ్యమైన జ్ఞానేంద్రియాలు ఒకటైనటువంటి కళ్ళను ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు కళ్ళని పరీక్షించుకోవాలని ఎటువంటి చిన్న సమస్య వచ్చినా దానికి సంబంధించినటువంటి ట్రీట్మెంట్లు తీసుకోవాలని కళ్ళజోళ్లను వాడుకోవాలని ఈ సందర్భంగా వారు




ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు సిల్వర్ సైదులు మాట్లాడుతూ మన శరీరంలో అతి తెలియజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సీలివేరు సైదులు రవి పత్రికా విలేకరులు సాయి గంగపురం సింగం కృష్ణ లింగస్వామి వెంకటేష్ కంటి ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.






## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలి

**బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసి జిల్లా నాయకుల డిమాండ్**

నల్లగొండ,జూలై 14(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బడి బాటకు విద్యార్థులు రావాలంటే ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని తలారి రాంబాబు,జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమంను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారనీ పేర్కొన్నారు. వీరిలో 90 శాతం విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలలకు దూరంగా నివాసం ఉంటున్నారని అన్నారు.ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు సౌకర్యమును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దీని ద్వారా విద్యార్థులకు సమయం శ్రమ, వృధా కాకుండా,చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ఆదేశించిన ఫలితాలు వస్తాయని,కొంతమేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూల్ గా ఏర్పాటు చేసుకొనే అవకాశం కలుగుతుందనీ ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులుగా బోగోజు మహేశ్వరచారి,యాతాకుల వెంకన్న, మామిడి జగన్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు తరిఎల్లయ్య, పొట్టేపాక శ్రీను,పుల్లెంల శంకర్,నకేరకంటి కళ్యాణ్ గౌడ్, కోశాధికారిగానేరెళ్లలింగయ్యన్ ,రేమిడాల వెంకటేష్, ఇరిగిసుధాకర్,బర్పటి రాజశేఖర్,కిన్నెర రవి,దుర్గం శేఖర్,మామిడిరవి, జేరిపోతులసైదులు,వంశి తదితరులుపాల్గొన్నారు.

## బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షునికి స్వాగతం పలికిన చిట్యాల బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్

చిట్యాల, జూలై 14(వార్త వేదిక సూర్య): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు యన్.రామచంద్ర రావు కి చిట్యాల పట్టణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా స్వాగతం పలికిన బిజెపి చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్. నియోజకవర్గ ఇన్చార్జి నగరికంటి మొగులయ్య బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని రామచంద్రారావు కి



సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు మాస శ్రీనివాస్ చికిలామెట్ల అశోక్ కన్నీబోయన మహాలింగం రుద్రవరం లింగస్వామి కూరెళ్ల శ్రీను బోడిగే అశోక్ పల్లె వెంకన్న కందటి చంద్ర రెడ్డి గంజి గోవర్ధన్ పీక వెంకన్న చిట్యాల పట్టణ మండల రామన్నపేట నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్**



నల్లగొండ, జూలై 14(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గంలోని ముదిగొండ గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలిక పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 15 మంది గిరిజన బాలిక విద్యార్థులు అనారోగ్యం పాలయ్యారని సమాచారం. ఈ ఘటనపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా నల్లగొండలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, అన్ని వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేశారు.

## వార్డెన్‌నూ తక్షణమే తొలగించాలి



దేవరకొండ (వార్తా వేదిక సూర్య): దేవరకొండ మండలం లో ముదిగొండ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో ఉదయం 18 మంది విద్యార్థుల పూడ్ ఫాయిజాన్‌కు గురయ్యారు విద్యార్థులనూ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అట్టి విషయం తెలుసుకొని విద్యార్థుల పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకుంటున్నా టి ఆర్ జి ఎస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్త్య సురేష్ నాయక్ హాస్టల్ విద్యార్థులతో చెలగాటం ఆడుతున్నా వార్డన్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి వేలాద్రి వార్డెన్‌నూ తక్షణమే తొలగించాలని కోరారు.

## స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే

# బిసిలకు రిజర్వేషన్ డ్రామా

- కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
- బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం
- మిర్యాలగూడలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, జూలై 14(వార్త వేదిక సూర్య): స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.

కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది.

అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు. తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూన్నారు అని ఆయన తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు భాస్కర్ రావు, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, చింతల శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# నల్లగొండ పార్టీ కార్యకర్తల ప్రాణ త్యాగం వెలకట్ట లేనిది

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు.**

నల్లగొండ,జూలై 14(వార్త వేదిక సూర్య): తెలంగాణలో రానున్నది డబుల్ ఇంజన్ సర్కారేనని తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు చెప్పారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో భాజాపా కార్యకర్తల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. కుటుంబ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించాలన్నారు. సోనియా గాంధీ కుటుంబ పాలనను తెలంగాణలో రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం కానీ, మతపరమైన రిజర్వేషన్లను ఒప్పుకోమని,ఈ మతపరమైన రిజర్వేషన్లతో బీసీలకు మోసం జరుగుతుందని తెలిపారు. బిజెపి పార్టీ దేశం కోసం, ప్రజల కోసం పని చేస్తుందని,ఇతర పార్టీలు తన కుటుంబ సభ్యులను, తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే పనిచేస్తారని విమర్శించారు. భాజపా కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రజల్లో కలిసి వారి కకలిసిపనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అవినీతి పార్టీలకు చమర గీతం పాడాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ నేతృత్వంలో 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాం, తెలంగాణలో కూడా త్వరలో అధికారం చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా ఆయన వెలిబుచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం ప్రజలు ప్రత్యామ్నయం కోరుకుంటున్నారని తెలియజేశారు.తెలంగాణ ప్రజలు రాజకీయ చైతన్యవంతులని వీరి చైతన్యంతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణ రాజకీయాల్లో నల్లగొండ జిల్లా రాజకీయ చైతన్యం



కలిగిందని, చైతన్యంతో ఇక్కడి నుండే ఉద్యమాలను మొదలు పెడుతున్నా మన్నారు. భారతీయ జనతా పార్టీ కోసం నల్గొండ జిల్లాలో అనేక మంది కార్యకర్తలు ప్రాణ త్యాగం చేశారని,వారి త్యాగం వృధా కాదని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని, నల్లగొండ జిల్లాలో అపూర్వ సోదరులకు,తండ్రి కొడుకులకు ఇతర నాయకులకు సమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అవినీతి అక్రమాలలో కోరుకుపోయిందని,ఫోన్ టాపింగ్, భూమాపియా వంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని విమర్శించారు.తెలంగాణలో రాజకీయ పోరాటాలు నల్లగొండ నుండి మొదలుపెట్టి కాషాయ జండా ఎగరవేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రైతుల కొరకు యూరియా 9 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా,12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపిస్తే, రైతులకు పంచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళారులకు పంచిందని అన్నారు.రైతుబంధు, రైతు రుణమాఫీ ఇవ్వకుండా రేవంత్ రైతులను మోసం చేసిందని చెప్పారు.ఈ సమావేశం భాజపా జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమ్మేళనంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వీరెల్లి చంద్రశేఖర్,చింతా సాంబమూర్తి, మాధగోని శ్రీనివాస్ గౌడ్,గోలి మసూదన్ రెడ్డి బండారు ప్రసాద్, పెల్లి రామరాజు యాదవ్, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల ఆగ్రహం

**-వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా మొద్దునిద్ర వీడని రేవంత్ సర్కార్**

**-ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం**

**-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు**

**-రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది**

**-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్య వ్యవస్థను నీరు గారుస్తున్నారు**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ, జూలై 14(వార్త వేదిక సూర్య): దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా రేవంత్ సర్కార్ మొద్దునిద్ర వీడడం లేదు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో,గురుకుల పాఠశాలలో, హాస్టల్స్ నిర్వహణపై ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది అని అన్నారు. ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం అని ఆయన తెలిపారు .రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురి అయ్యారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్య వ్యవస్థను నీరు గారుస్తున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 60మంది విద్యార్థుల మరణించడం జరిగింది అని తెలిపారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆయన కోరారు రాష్ట్రంలో సంక్షేమ రంగం మొత్తం కూడా భ్రష్టు పట్టిపోయిందని విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో ఉన్నటువంటి గురుకుల, ఆశ్రమ , వసతి గృహాలు,ప్రభుత్వ పాఠశాలలు మరియు అన్ని రకాల విద్యాసంస్థలలో కనీస పర్యవేక్షణ లోపించడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచారంగా తయారైందని ఆయన అన్నారు.గతంలో జరిగినటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో మరల విద్యా సంవత్సరం ప్రారంభం కావడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు కనీసం ఆశ్రమ పాఠశాలను క్షేత్రస్థాయిలో సందర్శించకపోవడంతో ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారని ఆయన ఆరోపించారు.

# గిరిజన బాలికల హాస్టల్‌లో అనారోగ్యకర పరిస్థితులు


**భద్రతా లోపాలు, పరిశుభ్రతపై నిర్లక్ష్యం**

**కేతావత్ బాబురామ్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు**

దేవరకొండ, జూలై 14(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర దేవరకొండ నియోజకవర్గంలోని గిరిజన బాలికల ఆశ్రమ హాస్టల్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఆహార విషబాధ (ఫుడ్ పాయిజన్) ఘటన గిరిజన సమాజాన్ని తీవ్ర కల్లోలానికి గురిచేసింది. దాదాపు 20 మంది బాలికలు అస్వస్థతకు గురవ్వడం, వారి ఆరోగ్య పరిస్థితిపై అధికారులు తక్షణ స్పందన చూపించకపోవడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠగా నిలిచింది.

ఈ ఘటన కేవలం ఆహార విషబాధకే పరిమితంకాకుండా, హాస్టల్‌లో నెలకొన్న అసహనకర పరిస్థితులన్నిటినీ బహిర్గతం చేసింది. పిల్లలు స్వయంగా వెల్లడించిన విషయాల ప్రకారం హాస్టల్ బాత్రూములు వారానికి ఒకసారి మాత్రమే శుభ్రపరచడం ఇది అనారోగ్య పరిస్థితులకు దారితీసే అత్యంత నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనం. మరింత దారుణమైన విషయం ఏమంటే, బాలికల బాత్రూములను శుభ్రపరచేందుకు జెంట్స్ వర్కర్ ను నియమించడం. ఇది నైతికంగా, భద్రతాపరంగా తీవ్రంగా తప్పు.


ఆ వర్కర్ పిల్లల అభిప్రాయాలను పట్టించుకోకుండా, “కర్రీ బాగా లేదంటూ” అన్నప్పుడు భయపెట్టడం, అణచివేయడం వంటి మానసిక వేధింపులకు పాల్పడడం వెలుగులోకి వచ్చింది. హాస్టల్‌లో సిబ్బంది తక్కువగా ఉండటం, నైట్ వాచ్‌మెన్ లేకపోవడం వల్ల రాత్రి భద్రత



లేకుండా పోవడం బాలికల భద్రతను ప్రమాదంలో నెట్టుతోంది. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ ఎ ప్రజాప్రతినిధులు, ఏటిడిఓలు, డిటిడబ్ల్యూ అధికారులు ఇప్పటివరకు ఒక్కసారైనా హాస్టల్‌కు వెళ్లి పిల్లల పరిస్థితిని తెలుసుకోకపోవడం గిరిజన సమాజానికి తీవ్ర అన్యాయం. “హెల్త్ ప్రాబ్లమ్” అనే వాదనలతో పదవుల్ని భద్రంగా ఉంచుకుంటూ బాధ్యతల్ని వదిలేసుకోవడం తల్లిదండ్రుల నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీసింది.

**గిరిజన సంక్షేమ సంఘం తరపున మా డిమాండ్లు**

- బాలికల హాస్టల్‌లో జెంట్స్ వర్కర్ల నియామకాన్ని తక్షణమే రద్దు చేయాలి.
- మహిళా వర్కర్లను ప్రత్యేకంగా నియమించి ప్రతిరోజూ పరిశుభ్రతను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.



- పిల్లలను భయపెట్టే లేదా వేధించే సిబ్బందిని వెంటనే తొలగించి శిక్షించాలి.
- హాస్టల్ నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- హాస్టల్‌కి ఒక్కసారి కూడా రాని ప్రజాప్రతినిధిపై ప్రభుత్వం పునర్విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలి.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థి సమస్యలపై రాజి లేని పోరాటం చేయవలసిన అవసరం ఉంటుందని ,బాబురామ్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను. బాధ్యత వహించని అధికారులు, ప్రజాప్రతినిధులపై తక్షణ చర్యలు తీసుకోకపోతే గిరిజన సమాజం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరిస్తున్నాను. బాలికల భద్రత, గౌరవం, విద్య, హక్కుల విషయంలో రాజీ పడేది లేదని కే బాబురామ్ నాయక్ తన స్పష్టమైన హెచ్చరికను ప్రకటించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఆలేరు మార్కెట్ చైర్మన్ ఆయన చైతన్య రెడ్డి సహకారంతో భారీ గేట్ ఏర్పాటు

**తుర్కపల్లి, జూలై 14 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో రోడ్డుపై రద్దీగా వాహనాలు వస్తుండడంతో రోడ్డు దాటి స్కూల్ పిల్లలు వెళ్లడానికి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి సహకారంతో రోడ్డుపై భారీ కెడ్స్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వెలిదే కనకరాజు, జల్తార్ లక్ష్మణ్, చాడ కరుణాకర్ రెడ్డి ,పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీ మైసమ్మ దేవాలయంలో ఘనంగా హెూమం

**చౌటుప్పల్, జూలై 14 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం నందు బోనాల ఉత్సవం చివరి రోజు సోమవారం శ్రీ గణపతి పూజ, సామూహిక కుంకు మార్చనలు, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. దేవాలయం కార్యనిర్వహణ అధికారి ఎస్



మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్, ఫకీరు గణేష్ రెడ్డి, చేపూరి మహేష్, ఈడుదుల లింగస్వామి, పబ్బు కిరణ్ గౌడ్, అర్చకులు శివప్రసాద్ శర్మ, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రేకులు ఫెయిల్ అయ్యి విధ్వంసం సృష్టించిన కంటైనర్ లారీ

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

**చౌటుప్పల్, జూలై 14 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలో సోమవారం కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. కృతిలో పెను ప్రమాదం తప్పింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న సర్వీస్ రోడ్డులోకి




దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం, పూల కొట్టు ధ్వంసం అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన పువ్వులు అమ్మే యువతి రెప్పపాటులో తప్పించుకుంది. కొద్ది నిమిషాల ముందు బైకును పెట్టి వెళ్లిన యువకుడు ప్రాణాలను దక్కించుకున్నాడు కానీ అతని బైకు పూర్తిగా ధ్వంసం అయింది. అక్కడే ఉన్న స్థానికులు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. కంటైనర్ లారీ సృష్టించిన విధ్వంసం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పునః నిర్మాణ మూత్రశాలలను ప్రారంభం

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోడెమ్ ప్రభాకర్ గౌడ్

**ఎల్బీనగర్, జూలై 14 (వార్త వేదిక సూర్య):** సైబరాబాద్ హయత్ నగర్ పరిధిలోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ మిస్ సల్మా ఫాతిమా మరియు శ్రీమతి ఫర్వీన్ బేగం జూనియర్ సివిల్ జడ్జి కమ్ 7వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ హయత్ నగర్ కోర్టు ఆవరణలో నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలను హయత్నగర్ బార్ అసోసియేషన్ సహకారంతో సోమవారం ప్రారం



భించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న మూత్రశాలలను సేవా దృక్పథంతో స్వచ్ఛతంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పునః నిర్మాణం చేయడం జరిగిందని వాటిని కక్షిదరులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఏం సతీష్, జనరల్ సెక్రెటరీ బి నరేష్, జాయింట్ సెక్రెటరీ బి అంజయ్య గౌడ్, రిప్రెసెంట్ యు సిహెచ్ సుమలత, ట్రెజరీ టి ఈశ్వర్ గౌడ్ ,లైబ్రరీ సెక్రెటరీ ఈ సైదులు గౌడ్, స్పోర్ట్స్ & కల్చర్ సెక్రెటరీ ఎస్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వి శృతి, బి మేఘన, కె .గోపి శంకర్, వి.సాయి కృష్ణ, శ్రీమతి జయసుధ దేవి, శ్రీమతి పద్మ మరియు న్యాయవాదులు, సూపర్డెంట్ ధారా రాములు,శారద, నాజర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్‌పై నుంచి దూకి మరణించిన విద్యార్థిని సంధ్య

### సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, బీసీ గురుకుల విద్యా సంస్థ జాయింట్ సెక్రటరీ శ్యాం ప్రసాద్ లాల్

**యాదాద్రి భువనగిరి, జూలై 14 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో ఉన్న బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఇటీవల నూతనంగా 5వ తరగతిలో చేరిన గద్వాల జిల్లా పీఠలాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని సంధ్య (10) హాస్టల్లో ఉండడం ఇష్టం లేక పారిపోయే ప్రయత్నంలో సోమవారం తెల్లవారుజామున హాస్టల్ బిల్డింగ్ పై నుంచి దూకగా పెద్ద బండరాళ్లపై పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. సంఘటనకు సంబంధించి అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం చౌటుప్పల్ మండలంలోని తూఫ్రాన్ పేట గ్రామంలో హైదరాబాద్, యాదాద్రి భువనగిరి రెండు జిల్లాలకు సంబంధించిన బీసీ బాలికల గురుకుల పాఠశాల నిర్వహించడం జరుగుతుంది, గద్వాల జిల్లాకు చెందిన విద్యార్థిని సంధ్య ఈ సంవత్సరం కొత్తగా పాఠశాలలో 5వ తరగతిలో చేరగా కొత్తగా చేరిన వారికి హెూమ్ సిక్ హాలిడేస్ ఇవ్వడంతో ఆమె తల్లిదండ్రులు ఇంటికి తీసుకువెళ్లి ఆదివారం మధ్యాహ్నం తిరిగి పాఠశాలకు తీసుకువచ్చి చేర్పించి వెళ్లారు. కానీ బాలికకు హాస్టల్లో ఉండడం ఇష్టం లేదు. కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థిని సంధ్య తోటి విద్యార్థులతో కలిసి చదువుకొని భోజనం చేశాక హాస్టల్ గదిలోకి వెళ్లి తన వస్తువులన్నింటినీ బ్యాగులో సర్దుకుంది. హాస్టల్ భవనంలోని రెండవ అంతస్తులో ఉంటున్న విద్యార్థిని సంధ్య అర్ధరాత్రి దాటాక పాఠశాల హాస్టల్లో ఉండడం ఇష్టం లేక పారిపోయే ప్రయత్నంలో బిల్లింగ్ నాలుగోవ ఫ్లోర్ పైకి వెళ్లి దూకేసింది. రాత్రి సమయం కావడంతో కింద ఏమీఉందో కూడా చూసుకోకుండానే పై నుంచి దూకడంతో ఉన్న బండరాళ్లపై



పడి తీవ్రంగా గాయపడి అక్కడికి అక్కడే మరణించింది. బాలిక కింద పడిన సమయంలో ఎవరు గమనించలేదు. ఉదయం అందరూ లేచాక టిఫిన్ కి వెళ్లే సమయంలో విద్యార్థిని సంధ్య కనిపించకపోవడంతో అందరూ హాస్టల్ గదులలో, హాస్టల్ చుట్టూ పరిసరాలలో సిబ్బంది వెతకగా హాస్టల్ వెనుక భాగంలో బండరాళ్ల మధ్యన సంధ్య మరణించి పడి ఉండడం గమనించి ప్రిన్సిపాల్ కు చెప్పారు. వెంటనే ఆమె చౌటుప్పల పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని మృతదేహాన్ని పోలీసులు పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని మృతి పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హాస్టల్ ముందు ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు బాలిక కుటుంబానికి మద్దతుగా ధర్నాలు చేశారు. సంఘటన స్థలాన్ని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, బీసీ గురుకుల విద్యాలయ సంస్థ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్, మండల తహసీల్దార్ వీరాబాయి, ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తదితర అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. మరణించిన బాలిక తల్లిదండ్రులతో, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఇతర సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి వివరాలను సేకరించారు.

**విద్యార్థిని మృతి పై నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తాం : చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి**


చౌటుప్పల్ మండలంలోని తూఫ్రాన్ పేట గ్రామంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో గద్వాల జిల్లాకు చెందిన విద్యార్థిని సంధ్య ఈ సంవత్సరం కొత్తగా పాఠశాలలో 5వ తరగతిలో చేరిన విద్యార్థిని సంధ్య హాస్టల్ బిల్డింగ్ పై నుంచి దూకి మరణించిన సంఘటనపై పూర్తి వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్ కు నివేదికను అందజేస్తామని ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తామంతా ఉదయం నుంచి ఇక్కడే ఉండి విద్యార్థిని మృతికి సంబంధించిన వివరాలను సేకరించడం జరిగిందని, తాము అందరితో మాట్లాడి తెలుసుకున్న విషయాలను, తాము గుర్తించిన వాస్తవాలతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని, బాధ్యులపై చర్యలు ఉంటాయని ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు.

### మహిళా స్వయం సహాయక సంఘాలకు

# వడ్డీ లేని రుణాల పంపిణీ

### మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జూలై 14(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం కందుకూరు మండలాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,తెలిపారు. ఆమె మాట్లాడుతూ, 2024 ఏప్రిల్ నుండి ఆగస్టు 2024 వరకు మహేశ్వరం మండలానికి చెందిన 982 సంఘాలకు కోటి రూపాయల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా కందుకూరు మండలానికి చెందిన 1,152 సంఘాలకు రూ. 1.09 కోట్లు వడ్డీ లేని రుణాలుగా అందించామని తెలిపారు. అలాగే, 2025 ఏప్రిల్ నుండి జూలై వరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బ్యాంకు రుణాల కింద 285 సంఘాలకు రూ. 16 కోట్లు రుణాలు మంజూరు



కావడంతో, ఈ చర్యలు మహిళల ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కే. సత్యనారాయణ, ఇతరస్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆషాడంలో గోరింటాకు శుభసూచకం : చిలుక మధుర ఉపేందర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూలై 14(వార్త వేదిక సూర్య):**
ఆర్ కే పురం డివిజన్ పరిధిలోని శ్రీరామ కృష్ణాపురం కాలనీలో ITDES (ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సరూర్‌నగర్ కో- ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ) ఆవరణంలో ITDES వారి సహకారంతో శ్రీ రామకృష్ణా పురం కాలనీ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో ఆషాడ మాసంలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మధుర ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడమా మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం శు



భసూచకమన్నారు. ప్రేమకు, శుభానికి ప్రతీకగా నిలిచే గోరింటాకు హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నమన్నారు, ఇలాంటి కార్యక్రమాల వల్ల మహిళలలో ఐక్యతకు పెంపొందిస్తుందన్నారు. గోరింటాకు పెట్టుకోవడం ద్వారా మహిళల్లో ఆనందం, ఆరోగ్యం, ఆయుషు పెంచుతాయని ఆయుర్వేద వైద్య గ్రంథాలలో నిక్షిప్తమై ఉందన్నారు. అందుకోసం ఆషాడ మాసంలో మహిళలందరూ తమ ఆరోగ్య పరిరక్షణ కోసం గోరింటాకు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు నీలిమ, ప్రధాన కార్యదర్శి రాధ, కోశాధికారి విజయలక్ష్మీ, కాలనీ పెద్దలు కోటేశ్వరి కమిటీ సభ్యులు శకుంతల, మాధవి, సరిత, సురేఖ, రాణి, పుష్ప, అర్చన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# జులై 15న హైదరాబాదులో ఇందిరా పార్క్ దగ్గర మహాధర్నా

**నల్లగొండ, జూలై 14 (వార్తా వేదిక సూర్య):**
బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను బిసి అన్ని రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, తాజా,మాజీ బీసీ ప్రజాప్రతినిదులు, వార్డు సభ్యులు, సర్పంచులు, సింగల్ విండో డైరెక్టర్లు,ఎంపీటీసీలు,జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు జిల్లా పరిషత్ చైర్మన్లు ఎమ్మెల్యేలు ఎంపీలు విజయవంతం చేయాలని,తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం ఏ విధంగానూ చట్టబద్ధత కల్పించినట్లు కాదు



అన్నారు. బీసీలను మోసం చేయడానికి ఇది మరో రూపం మాత్రమే. పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణ చేయించి బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడమొక్కటే పరిష్కారం, ఆ ప్రయత్నం చేయకుండా ఏమి చేసినప్పటికీ బీసీ లను మోసగించడం తప్ప మరేం కాదు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి తమిళనాడు తరహాలో తక్షణమే అన్ని రాజకీయ పార్టీలతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి రాజకీయంగా ఒత్తిడి చేస్తేనే సాధ్యమవుతుంది అన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్

### - రామావత్ రమేష్ నాయక్

**దేవరకొండ, జూలై 14(వార్త వేదిక సూర్య):**
ఈరోజు దేవరకొండ మండలం లో ఉన్న ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయిందనే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ గారు దేవరకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లకు అడిగి తెలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిన్న సాయంత్రం పెట్టిన చికెన్ తినడం తోటి వారికి ఫుడ్ పాయిజన్ అయిందని విద్యార్థులు తెలిపారు నిన్న రాత్రి నుండి వారికి వాంతులు విరోచనాలు అయితున్న వారిని ఆసుపత్రికి తరలించకుండా ఉదయం 10 గంటలకు పరిస్థితి చేయి దాటడం తోటి వారిని ఆసుపత్రికి తరలించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వము విద్యార్థుల పట్ల ఎంత ఆజాగ్రత్తగా ఉన్నదో దీన్నిబట్టి మనకు తెలుస్తాఉన్నది



విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే దీనిపై స్పందించాలని గత సంవత్సరం సుమారు 50 మంది విద్యార్థులు చనిపోయిన పట్టించుకోని ప్రభుత్వం ఇకనైనా మేలుకొని విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలి నాణ్యతలేని చికెన్ తినడం వలన విద్యార్థులు అవస్థత గురయ్యారు ప్రభుత్వం నాణ్యత కలిగినటువంటి కూరగాయలు పండ్లు సరఫరా చేసే పరిస్థితిలో



లేదా చేతకాదా ప్రభుత్వ సొమ్మును మీరు హెలికాప్టర్లో తిరుగుతూ మీ జల్సాల కోసం వాడే డబ్బులను విద్యార్థుల బాగు కోసం ఖర్చు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని ఇక మీదట ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మకం చంద్రమౌళి, బాబా, గణేష్, రవి తదితరులు ఉన్నారు.

# సీ.ఎం. రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూలై 14(వార్త వేదిక సూర్య):**
గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ నివాసం ఉండే చంద్రావతి కిడ్నీ సమస్యలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.
బాధిత భర్త రామకృష్ణ గారికి ఎల్.ఓ.సీ. చెక్కును ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయ నిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి పాల్గొన్నారు.






# ‘విశాల్ 35’ ప్రాజెక్ట్.. పూజా కార్యక్రమాలు

దక్షిణ సినిమా ప్రముఖ నటులలో ఒకరైన నటుడు విశాల్ ఇటీవల ‘మధ గజ రాజా’ చిత్రంతో భారీ బ్లాక్ బస్టర్ హిట్ సాధించారు. ఆ చిత్రం విజయం తర్వాత విశాల్ ఇప్పుడు తన 35వ చిత్రాన్ని ప్రారంభించారు. దీనిని ప్రముఖ నిర్మాత ఆర్.బి. చౌదరి ప్రతిష్టాత్మక బ్యానర్ సూపర్ గుడ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. ఆర్.బి. చౌదరి 1990లో ‘పుదు వసంతం’ చిత్రంతో సూపర్ గుడ్ ఫిల్మ్స్‌ను ప్రారంభించారు. అప్పటి నుండి ఈ బ్యానర్ అనేక విజయవంతమైన చిత్రాలను అందించింది. తమిళ, తెలుగు సినిమాకు అనేక మంది కొత్త దర్శకులను పరిచయం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రస్తుతం విశాల్‌తో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌కి 99వ చిత్రం.

ఈ కొత్త చిత్రానికి రవి అరసు దర్శకత్వం వహించనున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. నటుడు విశాల్, దర్శకుడు రవి అరసు కాంబోలో ఇది మొదటి చిత్రం. ముఖ్యంగా ‘మధ గజ రాజా’ చిత్రం ఘన విజయం తర్వాత విశాల్ మరోసారి సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్‌తో జతకట్టడం విశేషం. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేయనున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మార్క్ ఆంటోనీ విజయం తర్వాత సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ మరోసారి ఈ చిత్రానికి విశాల్‌తో కలిసి పనిచేస్తున్నారు. నటి దుషార విజయన్ విశాల్ సరసన కథానాయికగా నటించనున్నారు.



# U/A సర్టిఫికేట్ పొందిన ‘హరి హర వీరమల్లు’

దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం ‘హరి హర వీరమల్లు: పార్ట్ 1 - స్వార్డ్ vs స్పిరిట్’. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఈ పీరియడ్ యాక్షన్ చిత్రం జూలై 24, 2025 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మరో పది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానున్న ‘హరి హర వీరమల్లు’ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ సినిమా సెన్సార్ నుంచి %ఖ/ూ% సర్టిఫికేట్ ను పొందింది. 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో తెరకెక్కిన చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. చారిత్రక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా.. న్యాయం, ధర్మం కోసం పోరాడిన వీరుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా కనిపించనున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, నర్గీస్ ఫఖ్రీ, నోరా ఫతేహి వంటి అద్భుతమైన తారాగణం నటించింది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూర్చారు. ట్రైలర్ విడుదలైన తర్వాత ‘హరి హర వీరమల్లు’పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ప్రేక్షకులతో పాటు సినీ ప్రముఖులు సైతం ట్రైలర్ ను ఎంతగానో ప్రశంసించారు. ఈ చిత్రం వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు నమోదు చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### సెన్సార్ బోర్డు సభ్యుల ప్రశంసలు


‘హరి హర వీరమల్లు’ చిత్రం సెన్సార్ నుంచి U/A సర్టిఫికేట్‌ను పొందింది. ఈ చిత్ర నిడివి 2 గంటల 42 నిమిషాలు. ఈ రెండున్నర గంటల వెండితెర అద్భుతం.. సెన్సార్ బోర్డు సభ్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా సినిమాకి ప్రధాన బలంగా నిలిచిన ఆకర్షణీయమైన కథనాన్ని, భారీ విజువల్స్ ను వారు ప్రశంసలతో ముంచెత్తారు.

### వైజాగ్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుక

‘హరి హర వీరమల్లు’పై అంచనాలను మరింత పెంచుతూ.. జూలై 20వ తేదీన వైజాగ్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారని భావిస్తున్నారు.

# అగ్రహారంలో అంబేద్కర్

## -అసాధారణ విజయం సాధించాలి




మన భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల స్ఫూర్తితో రూపొందిన చిత్రం “అగ్రహారంలో అంబేద్కర్”. “దళిత సంచలనం” పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేశారు. కృష్ణచైతన్య ఎన్నో కష్టాలు పడి తెరకెక్కించిన ఈ చిత్రం అసాధారణ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ అభిమానులైన ప్రతి ఒక్కరూ “అగ్రహారంలో అంబేద్కర్” చిత్రం చూసి తీరాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ - లక్ష్మోజి ఫిల్మ్స్ పతాకంపై మంతా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. ఆయన మాట్లాడుతూ...”అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేసిన మందా కృష్ణగారికి బిగ్ బిగ్ థాంక్స్. ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం, కుల మత ప్రాంత వర్గ వైషమ్యాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ కు గొప్ప నివాళిగా.. ఎన్నో వ్యయప్రయాసలకు లోనై తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాం” అన్నారు.

# స్పోర్ట్స్ | SPORTS

# సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరోన్

ఐపీఎల్ 2026 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ సమయాత్తమవుతోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎదురైన ఘోర పరాజయాల నేపథ్యంలో జట్టు ప్రక్షాళనపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బౌలింగ్ కోచ్‌ను మార్చింది. జేమ్స్ ఫ్రాంక్లిన్‌ను తప్పించి కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. ఈ విషయాన్ని సోమవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ‘మా కోచింగ్ విభాగానికి ఆజ్యం తోడైంది. మా కొత్త బౌలింగ్ కోచ్ వరుణ్ ఆరోన్‌కు స్వాగతం’అని సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్వీట్ చేసింది.



జార?ండ్‌కు చెందిన వరుణ్ ఆరోన్..అత్యంత వేగవంతమైన బౌలర్‌గా గుర్తింపు పొందాడు. 2011-2015 మధ్య భారత్ తరపున 9 వన్డేలు, 9 టెస్ట్‌లు ఆడిన వరుణ్ ఆరోన్..29 వికెట్లు తీసాడు. వేగం అతని ప్రధాన బలం అయినప్పటికీ, తరచుగా గాయాల బారిన పడటం వరుణ్ ఆరోన్ కెరీర్‌పై ప్రభావం చూపింది.ఐపీఎల్‌లో 59 మ్యాచ్‌లు ఆడిన వరుణ్ ఆరోన్ 8.94 ఎనానమీతో 44 వికెట్లు పడగొట్టాడు. 2011లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన వరుణ్ అరోన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (2014-2016), కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్) (2017), రాజస్థాన్ రాయల్స్ (2019-2020), గుజరాత్ టైటాన్స్ (2022) జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. తన చివరి ఐపీఎల్ మ్యాచ్‌ను 2022లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడాడు. ఆ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించిన అతను కామెంటేటర్‌గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఎమ్ఆర్ఎఫ్ పేస్ ఫౌండేషన్‌లో యువ పేసర్లకు వరుణ్ ఆరోన్ మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇది తప్పా కోచ్‌గా అతనికి ఎలాంటి అనుభవం లేదు.వరుణ్ ఆరోన్ నియామకంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు సరైన ఎంపిక అంటే మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. బౌలర్‌గానే వరుణ్ ఆరోన్ రాణించలేదని, కోచ్‌గా ఏం చేస్తాడని కొందరు విమర్శించగా.. ఇండియన్ కోచ్‌ను తీసుకోవడం మంచి నిర్ణయమని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్‌గా డానియల్ వెటోరి బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.



# సిరాజ్‌కు రూ.2 లక్షల 25 వేల జరిమానా..!

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్( ఐసీసీ) చర్యలు తీసుకుంది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్‌లో సిరాజ్.. ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచిత ప్రవర్తంచడాన్ని తప్పుబట్టిన ఐసీసీ.. రూల్స్ ప్రకారం అతని మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించడంతో పాటు ఓ డీమెరిట్ పాయింట్ కేటాయించింది.నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత సిరాజ్ ఆగ్రహంగా సంబరాలు చేసుకున్నాడు. అతనిపైకి దూసుకెళ్లి కమాన్ అంటూ గట్టిగా అరిచాడు. ఈ క్రమంలో ఇద్దరి భుజాలు ఢీకొట్టుకున్నారు. సిరాజ్ చర్యను తప్పుబట్టిన అంపైర్లు.. ఆ సమయంలోనే అతన్ని మందలించారు. నాలుగో రోజు ఆట అనంతరం అంపైర్ల ఫిర్యాదుతో విచారణ జరిపిన మ్యాచ్ రిఫరీ నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నాడు. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5 ప్రకారం ‘ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచితంగా ప్రవర్తించడం, అసభ్యకర భాషను ఉపయోగించడం, బ్యాటర్ ఔటై వెళ్తున్నప్పుడు దూకుడుగా వ్యవహరించడం అపరాధం’అని ఐసీసీ పేర్కొంది.మ్యాచ్ రిఫరీ ముందు సిరాజ్ తన తప్పిదాన్ని అంగీకరంచాడు. గత 24 నెలల్లో సిరాజ్ చేసిన రెండో తప్పిదమిది. ప్రస్తుతం అతను ఖాతాలో రెండు డీమెరిట్ పాయింట్స్ ఉన్నాయి. రెండేళ్ల కాలంలో ఆటగాడి ఖాతాలో 4 డీమెరిట్ పాయింట్స్ ఉంటే మ్యాచ్ నిషేధం ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది. సిరాజ్ ఖాతాలో మరో రెండు పాయింట్స్ చేరితే నిషేధం పడుతుంది.

# కేఎల్ రాహుల్ ఔట్‌పై గవాస్కర్ తీవ్ర అసంతృప్తి



క్రికెట్‌లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ అనేది అంపైర్ నిర్ణయాలపై స్పష్టతనిచ్చే ఒక ముఖ్యమైన సాధనంగా మారింది. అయితే, లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌ను అవుట్ చేసిన తీరుపై భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. మ్యాచ్‌లోని ఒక కీలక సందర్భంలో, కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్ బౌలర్ బంతికి ఎల్బీడబ్ల్యూగా అవుట్ అయ్యాడు. ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చినప్పటికీ, ఇంగ్లాండ్ జట్టు రివ్యూకు వెళ్లింది. డీఆర్ఎస్‌లో బంతి మిడిల్ స్టంప్‌ను తాకుతుందని చూపించడంతో రాహుల్‌ను అవుట్‌గా ప్రకటించారు.ఈ నిర్ణయంపై కామెంటరీ బాక్స్‌లో ఉన్న సునీల్ గవాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీఆర్ఎస్‌లో బంతి ప్రయాణించిన తీరు, స్టంప్స్‌ను తాకిన వైనంపై ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. “ఆశ్చర్యంగా, ఈ బంతి అంతగా ఎగరలేదు. భారత బౌలర్లు బౌలింగ్ చేసినప్పుడు చాలాసార్లు సమీక్షలలో బంతి స్టంప్‌ల పైనుంచి వెళ్తున్నట్లు చూపించాయి” అని గవాస్కర్ వ్యాఖ్యానించాడు.“నేను ఈ టెక్నాలజీని ప్రశ్నిస్తున్నాను” అంటూ ఫైర్ అయ్యారు. ఆయన మాటల్లో డీఆర్ఎస్‌లోని “అంపైర్స్ కాల్” అనే నిబంధనపై కూడా అసంతృప్తి వ్యక్తమైంది. “అంపైర్స్ కాల్” అనేది ఫీల్డ్ అంపైర్ నిర్ణయానికి అనుకూలంగా ఉండే ఒక నియమం. ఇది కొన్నిసార్లు వివాదాలకు దారి తీస్తుంది.సునీల్ గవాస్కర్ డీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ పలు సందర్భాల్లో ఈ టెక్నాలజీపై ఆయన తన సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా, బ్యాటర్లు అవసరం లేకపోయినా డీఆర్ఎస్‌ను వినియోగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. “ఇది అంతర్జాతీయ క్రికెట్. ఈ విషయం మీకు తెలియకపోవచ్చు.. స్కూల్ క్రికెట్ కాదు” అంటూ ఒకానొక సందర్భంలో వ్యాఖ్యానించారు. క్రికెట్‌లో నిర్ణయాలను మరింత ఖచ్చితంగా చేయడానికి డీఆర్ఎస్‌ను ప్రవేశపెట్టారు. అయితే, కొన్ని సందర్భాల్లో డీఆర్ఎస్ నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, బాల్ ట్రాకింగ్ టెక్నాలజీ, హాక్-ఐ వంటివి చూపించే ఫలితాలు కొన్నిసార్లు ప్రేక్షకులకు, ఆటగాళ్లకు, విశ్లేషకులకు కూడా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు డీఆర్ఎస్‌పై ప్రశ్నలు లేవనెత్తడం, ఈ టెక్నాలజీ విశ్వసనీయతపై పునరాలోచన చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. టెక్నాలజీని మెరుగుపరచడం, దానిలో పారదర్శకతను పెంచడం ద్వారా మాత్రమే దీనిపై పూర్తి నమ్మకాన్ని కల్పించగలరు. లేకపోతే, ఆటలో ఉత్కంఠతను పెంచే బదులు, వివాదాలను సృష్టించే సాధనంగానే డీఆర్ ఎస్ మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# చరిత్ర సృష్టించిన శుభమన్ గిల్



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదివరకే దాదాపు పది రికార్డులను తన ఖాతాలో వేసుకున్న గిల్ ఇంగ్లాండ్‌తో లార్డ్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మూడో టెస్టులో రాహుల్ ద్రావిడ్ రికార్డును అధిగమించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయడం ఛేజింగ్ లో భారత జట్టుపై ఒత్తిడిని పెంచింది. అయితే, ఈ ఇన్నింగ్స్ ద్వారా రాహుల్ ద్రవిడ్ 23 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డ్ మిస్టర్ డిపెండబుల్ ద్రావిడ్ పేరట ఉండేది.మూడో టెస్టులో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేసర్ బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కీలకమైన ఈ ఇన్నింగ్స్ లో గిల్ కేవలం 6 పరుగులు చేశాడు. దీంతో ఈ టెస్ట్ సిరీస్‌లో గిల్ 607 పరుగులు చేశాడు. దాంతో ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రావిడ్ పేరిట ఉంది. ద్రావిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో జరిగిన 4 మ్యాచ్‌ల 6 ఇన్నింగ్స్‌లలో మొత్తం 602 పరుగులు చేశాడు. ఇప్పుడు భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డుపై శుభ్‌మన్ గిల్ కన్నేశాడు. అతను టెస్ట్ సిరీస్ లో తరువాత మ్యాచ్ లలో ఇది సాధించవచ్చు. ఇంగ్లాండ్ పై టెస్ట్ సిరీస్ లో గ్రాహం గూచ్ పేరిట అత్యధిక పరుగుల రికార్డ్ ఉంది. గ్రాహం గూచ్ 1990లో 752 పరుగులు చేశాడు. గిల్ అతని రికార్డును బద్దలు కొట్టాలంటే తరువాత 4 ఇన్నింగ్స్‌లలో గిల్ 146 పరుగులు చేయాలి. గిల్ ఈ సిరీస్‌తో టెస్ట్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో అతను సెంచరీ చేశాడు. రెండో టెస్ట్‌లో అతను 430 పరుగులు (269o161) చేశాడు. ఓ టెస్టుల్లో ఒక భారత బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**